క్లుప్తంగా

ఆరోగ్య సూత్రాలు పాటించాలి


గర్భిణులకు పరీక్షలు చేస్తున్న డాక్టర్ దివ్య

గంగాధరనెల్లూరు: గర్భిణులు ఆరోగ్య సూత్రాలు పాటించాలని తూగుండ్రం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ దివ్య తెలిపారు. తూగుండ్రంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్‌పై గర్భిణులకు గురువారం అవగాహన కల్పించారు. డాక్టర్ మాట్లాడుతూ ప్రతి నెలా 9వ తేదీ సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో వివిధ రకాల పరీక్షలు నిర్వహిస్తామన్నారు. రక్తహీనత లేకుండా ఉండేందుకు గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. కాన్పు జరిగేవరకు ఐరన్ మాత్రలు మింగాలన్నారు. ప్రతి నెలా డాక్టర్ దగ్గర పరీక్ష చేయించుకోవాలని కోరారు. ఆస్పత్రుల్లోనే ప్రసవాలు చేయించుకోవాలన్నారు. ఆరోగ్యవిద్యాధికారి రాజేంద్రప్రసాద్, పీహెచ్ఎన్ శాంతి, సూపర్‌వైజర్ వరలక్ష్మి పాల్గొన్నారు.

నేడు ఎస్ఎస్‌కొండలో వైఎస్సార్ సీపీ సమావేశం

గంగాధరనెల్లూరు: మండలంలోని సిద్దేశ్వర స్వామికొండ వద్ద శుక్రవారం వైఎస్సార్ సీపీ శ్రేణులకు ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల కన్వీనర్ పూర్ణచంద్రారెడ్డి తెలిపారు. ఈ నెల 13న ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో వైఎస్సార్ సీపీ నాయకులకు సన్నాహక సమావేశం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ఆర్టీసీ వైస్ చైర్మన్ ఎంసీ విజయానందరెడ్డి పాల్గొని, సూచనలు చేస్తారన్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

తాజా కూరగాయలు వాడాలి


భోజనాన్ని రుచి చూస్తున్న ఎంపీడీఓ విద్యావతి

పాలసముద్రం: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న జగనన్న గోరుముద్ద పథకంలో విద్యార్థులకు పెట్టే మధ్యాహ్న భోజనం తయారీకి తాజా కూరగాయలు, అయోడిన్ ఉప్పు వాడాలని ఎంపీడీఓ ఎస్ విద్యావతి తెలిపారు. గురువారం శ్రీకావేరిరాజుపురం ప్రాథమికోన్నత పాఠశాలలో జగనన్న గోరుముద్ద పథకంలో విద్యార్థులకు పెడుతున్న మధ్యాహ్నభోజనాన్ని ఆమె పరిశీలించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రభుత్వం మధ్యాహ్న భోజనంలో మార్పు తీసుకొచ్చిందన్నారు. కూరగాయలు, నిత్యావసరాలు పెరిగిన నేపథ్యంలో ఏజెన్సీలకు బిల్లులు పెంచారన్నారు. భోజనం నాణ్యతగా తయారు చేయాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు చేసిన భోజనాన్ని రుచి చూశారు.

ఎంఈఓ శ్రీదేవికి సన్మానం


ఎంఈఓను సన్మానిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

నగరి: మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉత్తమ ఎంఈఓగా ఎంపికైన శ్రీదేవిని వైఎస్సార్‌సీపీ నాయకులు సత్కరించారు. గురువారం స్థానిక ఎమ్మార్సీలో ఎంఈఓను కలిసిన వారు దుశ్శాలువలు, జ్ఞాపికలతో సన్మానించారు. సేవలను అలాగే కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రారెడ్డి, మున్సిపల్ సచివాలయ కన్వీనర్ దయానిధి, కౌన్సిలర్లు గోపాల్‌రెడ్డి, మునికృష్ణారెడ్డి, ఇంద్రయ్య, దేశమ్మ దేవాలయ కమిటీ చైర్మన్ వేణుబాబు, మణి, అయ్యప్ప, సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

మహిళా టీచర్లకు సన్మానం


మహిళా ఉపాధ్యాయులతో తోటి సిబ్బంది

నగరి: స్థానిక పీసీఎన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. హెచ్ఎం ఎం.సునీతతో పాటు పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులను దుశ్శాలువలు, పూలమాలలతో తోటి ఉపాధ్యాయులు సత్కరించి గౌరవించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ నేడు మహిళలు అన్ని రంగాల్లోనూ దూసుకుపోతున్నారని తెలిపారు. సాధించాలన్న తపన మహిళాభివృద్ధికి సోపానమన్నారు.

శ్రీవారి దర్శనానికి 16 గంటలు

తిరుమల: తిరుమలలో గురువారం భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. క్యూకాంప్లెక్స్‌లో 7 కంపార్టుమెంట్లు నిండాయి. బుధవారం అర్ధరాత్రి వరకు 61,921 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. 23,141 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు స్వామివారికి కానుకల రూపంలో హుండీలో రూ.3.68 కోట్లు సమర్పించారు. టైం స్లాట్ టికెట్లు కలిగిన వారికి సకాలంలోనే దర్శనమవుతోంది. టికెట్లు లేని వారికి 16 గంటల్లో దర్శనం లభిస్తోంది.

అభివృద్ధికి అండగా నిలవండి

- గత ప్రభుత్వంలో బాబు వస్తే జాబు వస్తుందంటూ మోసం
- వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలోనే ఉద్యోగ అవకాశాలు
- మంత్రి ఆర్‌కే రోజా


ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో మంత్రి ఆర్‌కే రోజా

నగరి: ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అభివృద్ధికి అండగా నిలవాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల, క్రీడాశాఖ మంత్రి ఆర్‌కే రోజా పిలుపునిచ్చారు. గురువారం మున్సిపల్ పరిధిలోని ఏకాంబరకుప్పంలో ఆమె ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పట్టభద్రులను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటును శ్యామ్‌ప్రసాద్‌రెడ్డికి వేసి ఆశీర్వదించాలని కోరారు. యువతకు భవిష్యత్తు జగనన్నతోనే అని గత ప్రభుత్వంలో బాబు వస్తే జాబు వస్తుందంటూ యువతకు ఉద్యోగాలు ఇవ్వకుండా ఏమార్చారన్నారు. ప్రస్తుత ప్రభుత్వం వచ్చాకే నిరుద్యోగులకు ఉద్యోగావకాశం లభించిందన్నారు. ప్రతి ఒక్కరినీ సంక్షేమంతో ఆదుకుంటున్నామని తెలిపారు. అందువల్ల సంక్షేమ ప్రభుత్వానికి అండగా నిలబడి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించి మరిన్ని అభివృద్ధి పనులు కొనసాగించేందుకు తోడ్పాటు అందించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పీజీ నీలమేఘం, వైస్ చైర్మన్ బాలన్, కౌన్సిలర్లు బాబు, బీడీ భాస్కర్, మురుగ, పురుషోత్తం, కోఆప్షన్ సభ్యులు ఆనంద్‌కుమార్, ఎల్లప్పరెడ్డి, నాయకులు షణ్ముగనాయుడు, బీఎస్


ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ యువత

సుందరం మొదలియార్, సత్యం మొదలియార్, పొన్నుస్వామి మొదలియార్, ఎంజీ చంద్రన్, చిదంబర మొదలియార్, ఎస్ఎస్‌డీ మణి, ఎంజీ మునికృష్ణ, ఎస్ఎన్‌డీ పాండు మొదలియార్ పాల్గొన్నారు.

పేర్నాటిని గెలిపించండి

పుత్తూరు రూరల్: ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలంటూ స్థానిక వైఎస్సార్‌సీపీ యువత ప్రచారంలో దూసుకుపోతోంది. గురువారం పట్టణంలోని పలు కాలనీల్లోని పట్టభద్రుల వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. సేవాదృక్పథం కలిగిన శ్యామ్‌ప్రసాద్‌రెడ్డిని గెలిపించుకోవడం ద్వారా యువతకు మేలు జరుగుతుందని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలనకు మద్దతుగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో యువనేతలు మనోజ్, శివ, వడివేలు, మోహన్‌గాంధీ, సురేష్‌బాబు, దావూద్ తదితరులు పాల్గొన్నారు.

సుందరం, బాలాజీ, నరేష్, ఎస్‌జీ రాజేంద్రన్, లోగన్, కుమార్, అన్నామలై, జయకుమార్, హేమచంద్రన్, అన్నాదొరై, మణి, గణపతి,రంగ, వాసు, శివకుమార్, రామకోటి, కార్తవరాయన్, ఎస్ఎస్ పొన్నుస్వామి, మోహన్, నారాయణస్వామి, గోపాల్ పాల్గొన్నారు.

పేర్నాటి గెలుపే లక్ష్యం

శ్రీరంగరాజపురం: ఎమ్మెల్సీ ఎన్నికల్లో పేర్నాటి శ్యామ్‌ప్రసాద్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పని చేయాలని జెడ్పీటీసీ సభ్యుడు రమణప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, సచివాలయ వ్యవస్థ ద్వారా ఉద్యోగాలు కల్పన, నిరుద్యోగుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అనంతరం కటికపల్లె, డీకే మర్రిపల్లె, మంగుంట గ్రామాల్లో పట్టభద్రులకు కరపత్రాల పంపిణీ చేసి, వైఎస్సార్ సీపీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ అనంతరెడ్డి, సర్పంచ్ మార్కొండయ్య, నాయకులు జనార్దన్, మణి, ముత్యాలు, యుగంధర్ పాల్గొన్నారు.

తాగునీటి సమస్య లేకుండా చూడండి


నెల్లేపల్లెలో సూచనలు చేస్తున్న ఎంపీడీఓ శ్రీదేవి

గంగాధరనెల్లూరు: ఎండాకాలంలో తాగునీటి సమస్య లేకుండా చూడాలని ఎంపీడీఓ శ్రీదేవి కోరారు. మండలంలోని వెజ్జుపల్లె, నెల్లేపల్లె, కోటాగరం సచివాలయాలను గురువారం సందర్శించారు. రికార్డుల్ని పరిశీలించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ తాగునీటి పైప్‌లైన్లు వెంటనే మరమ్మతులు చేపట్టాలన్నారు. తాగునీటి ఎద్దడిని ముందస్తుగా గుర్తించి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి సోమవారం గ్రీవెన్స్‌సెల్ నిర్వహించి, క్షేత్రస్థాయిలో సమస్యల్ని పరిష్కరించాలని ఆదేశించారు.

ప్రభుత్వాస్పత్రిలోనే ప్రసవం చేయించుకోవాలి


గర్భిణిని పరీక్షిస్తున్న డాక్టర్ వాసంతి

పాలసముద్రం: గర్భిణులు ప్రభుత్వాస్పత్రిలోనే ప్రసవం చేయించుకుంటే మాతాశిశు మరణాలు జరగవని వైద్యాధికారి వి.వాసంతి తెలిపారు. గురువారం పాలసముద్రం పీహెచ్‌సీలో ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు వైద్యపరీక్షలు చేశారు. గర్భిణులకు హిమోగ్లోబిన్, బ్లడ్ షుగర్, బ్లడ్ గ్రూపింగ్, వీడీఎస్ఎల్, హెచ్ఐవీ, హెచ్‌బీఎస్ఏజీ తదితర పరీక్షలు చేశారు. డాక్టర్ వాసంతి మాట్లాడుతూ పౌష్టికాహారంతోపాటు, పండ్లరసం, కూరగాయలు ఎక్కువగా నీరు, ఓఆర్ఎస్ తీసుకోవాలన్నారు. అనంతరం 35 మంది గర్భిణులకు పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీహెచ్ఓ జ్ఞానశేఖర్, సూపర్‌వైజర్ మురళి, సుశీల పాల్గొన్నారు.

గురుదక్షిణామూర్తికి విశేష పూజలు



పుత్తూరు రూరల్: స్థానిక శ్రీకామాక్షీ సమేత శ్రీసదాశివేశ్వరస్వామి ఆలయంలోని గురుదక్షిణామూర్తికి గురువారం విశేష పూజలు చేశారు. తొలుత కలశ ప్రతిష్ట చేసి వినాయక పూజ, కలశ పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం స్వామివారికి పంచామృతం, చందనంతో అభిషేకం చేశారు. సుగంధ పుష్పాలతో అలంకరించి, ధూపదీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.



మహిళామణులకు సన్మానం

మహిళా దినోత్సవం సందర్భంగా నగరి నియోజకవర్గంలోని మహిళా ప్రజాప్రతినిధులను సన్మానిస్తున్న మంత్రి ఆర్‌కే రోజా సోదరుడు రామ్‌ప్రసాద్ రెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు –నగరి

నేడు సన్నాహక సమావేశం

వెదురుకుప్పం: మండలంలోని గంటావారిపల్లె సమీపంలో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బండి హేమసుందర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మనాభరెడ్డి గురువారం ఓ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు జరిగే సమావేశానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఏఎంసీ, పీఏసీఎస్ చైర్మన్, డైరెక్టర్లు, సచివాలయ కన్వీనర్లు తప్పకుండా హాజరు కావాలని కోరారు. సమావేశానికి ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి హాజరవుతారని పేర్కొన్నారు.

50 ఏళ్ల మట్టి రోడ్డుకు మోక్షం

చిత్తూరు కార్పొరేషన్: జీడీనెల్లూరు నియోజకవర్గంలో దాదాపు 50 ఏళ్లుగా ఉన్న మట్టిరోడ్డుకు మోక్షం లభించినట్లు జిల్లా అటవీశాఖాధికారి చైతన్యకుమార్‌రెడ్డి గురువారం మీడియాకు తెలిపారు. 1980కి ముందు అటవీ ప్రాంతం నుంచి గ్రామాలకు కనెక్టెవిటీ మట్టిరోడ్డు ఉందన్నారు. గ్రామీణుల సమస్యలను తెలుసుకున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి ప్రత్యేక చొరవతో సీఎంఓ, రాష్ట్ర అటవీశాఖాధికారులను కలిసి సమస్యను తెలియజేసి అక్కడ బీటీ రోడ్డు వేయాలని కోరినట్లు గుర్తుచేశారు. అటవీశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అటవీ ప్రాంతంలో రోడ్డు మంజూరుకు సహకారం అందించారని వివరించారు. హంసపురం–టీవీఎస్‌పురం వరకు రూ.1.8 కోట్లతో 1.2 కిలోమీటర్లు, రాచపాలెం–వనదుర్గాపురం వరకు రూ.3 కోట్లతో 3.15 కిలోమీటర్లు, బలిజకండ్రిగలో రూ.50 లక్షలతో 600 మీటర్ల రోడ్డు నిర్మాణానికి అటవీ అనుమతులు లభించాయని చెప్పారు.

కార్యకర్తల కుటుంబాలకు భరోసా


దొరై కుటుంబ సభ్యులతో కుమారస్వామిరెడ్డి

నింద్ర: మండలంలోని కొప్పేడు దళితవాడకు చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త దొరై(55) గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలిసి రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి రోజా సోదరుడు కుమారస్వామి రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి శ్యామ్‌లాల్, సింగిల్‌విండో అధ్యక్షుడు మునికృష్ణారెడ్డి, కోఆప్షన్ సభ్యులు అనిల్, ఎంపీటీసీ విజేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా శ్రీశైలం ట్రస్టు బోర్డు చైర్మన్ రెడ్డివారి చక్రపాణిరెడ్డి, ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, సర్పంచ్ సంపూర్ణమ్మ తదితరులు కూడా దొరై కుటుంబాన్ని వేర్వేరుగా పరామర్శించారు.

టీకాలతో గాలికుంటు వ్యాధి నివారిద్దాం

శ్రీరంగరాజపురం: టీకాలు వేయించి, పాడిపశువులకు సోకే గాలికుంటు వ్యాధిని నివారిద్దామని పశువైద్యాధికారి డాక్టర్ కేపీ శ్రీవిద్య అన్నారు. మండలంలోని నల్లపల్లె, 49 కొత్తపల్లిమిట్ట, కనికాపురం, ఉడమలకుర్తిలో పశువులకు గురువారం గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు వేశారు. వైద్యాధికారి మాట్లాడుతూ పశువులకు వ్యాపించే ప్రాణాంతకమైన వ్యాధుల్లో గాలికుంటు వ్యాధి ఒకటన్నారు. ప్రతి ఒక్కరూ తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది లీలావతి, ధర్మరావు, హరిబాబు, పవన్, ఉమ, సాయి, తదితరులు పాల్గొన్నారు.

పేర్నాటికే మొదటి ప్రాధాన్యత ఓటు


ఎన్నికల ప్రచారంలో మండలపార్టీ నాయకులు

నగరి: తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డికే వేయాలని మండల సచివాలయ కన్వీనర్ హరి తెలిపారు. గురువారం ముడిపల్లిలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి పట్టభద్రులను కలిసిన నాయకులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. పేర్నాటి గెలుపు అభివృద్ధి చేసే ప్రభుత్వానికి మనమిచ్చే ఉతమన్నారు. కార్యక్రమంలో నాయకులు భాస్కర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కన్నియప్ప, పీఏసీఎస్ అధ్యక్షులు తిరుమల రెడ్డి, సర్పంచ్ ప్రకాష్, ఎంపీటీసీ కృష్ణయ్య, చంద్రారెడ్డి, ఇమ్రాన్, మాజీ ఎంపీపీ జయచంద్రారెడ్డి, దామునాయుడు, సుధాకర్ రెడ్డి, గోవిందయ్య, సచివాలయ కన్వీనర్ రామ్మూర్తి, సుబ్రమణ్యం, ఏలుమలై రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నింద్రలో..


నింద్రలో..

నింద్ర: తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేర్నాటి శ్యామ్‌ప్రసాద్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ మండలంలోని పలు గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఆర్‌బీకే చైర్మన్ వీరయ్య మాట్లాడుతూ మన రాష్ట్రంలో ప్రతి పేదవాడికి ప్రభుత్వ సేవలు అందించిన ఘనత మన సీఎం జగనన్నదే అన్నారు. వైఎస్సార్‌సీపీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి శ్యామ్‌ప్రసాద్ రెడ్డి గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో నాయకులు రమణరాజు, మాజీ సర్పంచ్ సత్యరాజ్, గోవిందమ్మ, సుధాకర్ పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికే తొలి ప్రాధాన్యత

శ్రీరంగరాజపురం: తాగునీటి సమస్య పరిష్కారానికే మొదటి ప్రాధాన్యత కల్పిస్తున్నామని ఉడమాలకుర్తి సర్పంచ్ చిట్టి అన్నారు. గురువారం పంచాయతీలోని తుంగమిట్ట గ్రామంలో తాగునీరు కోసం గ్రామస్తులు కొంత ఇబ్బంది పడుతుంటే వెంటనే స్పందించి సర్పంచ్ చిట్టి నూతనంగా బోరు వేశారు. అలాగే మరమ్మతులకు గురైన చేతి బోరును మరమ్మతు చేశారు. సర్పంచ్ చిట్టి మాట్లాడుతూ తాగునీటిని పొదుపుగా వాడుకోవాలని, వృథా చేయకూడదన్నారు. పంచాయితీలో నీటి ఎద్దడి రాకుండా ప్రభుత్వం అదనంగా నూతన బోరును మంజూరు చేసిందన్నారు.

సంస్కరణలతోనే విద్యా సంపన్నుల సృష్టి


వెదురుకుప్పం: పాతగుంటలో ఓటర్లతో మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి

- ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి

వెదురుకుప్పం: పేదవర్గాల్లో విద్యా సంపన్నులను సృష్టించాలన్న ఆకాంక్షతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విద్యావ్యవస్థలో సంస్కరణలు తీసుకొచ్చినట్లు ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి తెలిపారు. పేదరిక నిర్మూలన కేవలం విద్యతోనే సాధ్యమవుతుందనే ఉద్దేశంతో ప్రభుత్వం పలు విప్లవాత్మకమార్పులకు శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకుని విద్యకు ప్రథమ ప్రాధాన్యత ఇచ్చి పేదలకు బాసటగా నిలిచిన సీఎం జగనన్నను అందరూ ఆశీర్వదించాలని కోరారు. గురువారం మండలంలోని జక్కిదొన, నల్లవెంగనపల్లె, పాతగుంట, వెదురుకుప్పం, పచ్చికాపల్లం, ఆర్‌కేఎంపురం జెడ్పీ హైస్కూళ్లు, చవటగుంట ప్రభుత్వ ఇంటర్, డిగ్రీ కళాశాలలతో పాటు సచివాలయాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని పేదలు ఆకలితో అలమటించకూడదన్న సంకల్పంతో సంక్షేమ పథకాలను తీసుకొచ్చారన్నారు. అట్టడుగున ఉన్న వర్గాల్లోని ప్రతి ఒక్కరూ అన్ని రంగాల్లోనూ అభివృద్ధి సాధించాలన్న ఆశయంతో సంక్షేమ పథకాలను రూపొందించారని చెప్పారు. సమాజంలో ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందాలంటే విద్యే ప్రామాణికమని భావించిన సీఎం ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దినట్లు తెలిపారు. నాడు–నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చినట్లు చెప్పారు. బడికి పంపే ప్రతి తల్లికి ఖాతాలో అమ్మఒడి కింద రూ.15 వేలు జమ చేస్తూ వారి స్థితిగతులను పెంచినట్లు చెప్పారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు నాంది పలికిన జగనన్నపై ప్రతిపక్షాలు విషం చిమ్ముతున్నాయని అసహనం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వంపై నిరంతరం దుమ్మెత్తిపోసేందుకు కంకణం కట్టుకున్నారని మండిపడ్డారు. విద్యపైనా విషం చిమ్ముతూ బలహీన వర్గాలకు ఉన్నత చదువులు అందకుండా అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నాయని విమర్శించారు. టీడీపీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లను కొనుగోలు చేసేందుకు కుటిల యత్నాలు చేస్తున్నట్లు ఆరోపించారు. గత మూడేళ్లలో రాష్ట్రంలో చోటు చేసుకున్న పరిణామాలు, గత ప్రభుత్వం అప్పుల ఊబిలోకి నెట్టేసిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టి క్రమంగా అన్ని వర్గాలకూ ప్రాధాన్యత ఇచ్చి, ప్రగతి పథంలోకి తీసుకెళుతున్నట్లు చెప్పారు. జగనన్న బలపరచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి చంద్రశేఖర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు సుకుమార్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి బండి గోవర్ధన్‌రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బండి హేమసుందర్‌రెడ్డి, బీసీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బట్టే సుబ్రమణ్యం, జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మనాభరెడ్డి, మండల కన్వీనర్ ధనంజయరెడ్డి, ఏఎంసీ మాజీ ఉపాధ్యక్షుడు రామయ్య, వైస్ ఎంపీపీ విజయ, కో–ఆప్షన్ సభ్యుడు వెంకటేష్, సర్పంచ్‌లు పుష్ప, భువనేశ్వరి, నాయకులు గురవారెడ్డి, రోశిరెడ్డి, భీమశంకర్‌రెడ్డి, శివాజీ పాల్గొన్నారు.

కళాశాల భవన నిర్మాణాలను పూర్తి చేయండి

కార్వేటినగరం: అర్ధాంతరంగా నిలిచిపోయిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలని ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి అన్నారు. పనులు ఆగిపోయిన కళాశాల భవనాన్ని గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తుందని, అలాంటి విద్యాలయాల నిర్మాణాన్ని అర్ధాంతరంగా నిలిపి వేయకండని కాంట్రాక్టర్లకు సూచించారు. బిల్లులు మంజూరు విషయాన్ని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి మంజూరు చేయిస్తానని, ఆగిన పనులను వెంటనే ప్రారంభించి, పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే సంస్థానాధీశులు నిర్మాణం, చేపట్టిన చారిత్రక కట్టడమైన రాణిమహల్ మరమ్మతుకు సీఎంతో సంప్రదించి త్వరలో నిధులు మంజూరు చేసి రాణి మహల్‌కి పూర్వ వైభవం తీసుకొస్తానని హామీ ఇచ్చారు. మంత్రి వెంట జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ, పార్టీ మండల కన్వీనర్ ధనంజయవర్మ, యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనంజయరెడ్డి, ముస్లిం మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హమీద్‌ఖాన్, వైస్ ఎంపీపీ కార్తీక్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు పట్నం ప్రభాకర్‌రెడ్డి ఉన్నారు.

గృహ నిర్మాణాలను వేగవంతం చేయండి

శ్రీరంగరాజపురం: మండలంలోని జగనన్న లేఅవుట్లలో జరుగుతున్న గృహ నిర్మాణాలను పనులను వేగవంతం చేసి, సకాలంలో పూర్తి చేయండని హౌసింగ్ ఏఈ శ్రీధర్ అన్నారు. ఈ సందర్భంగా 50 బసివిరెడ్డిపల్లె, ఎస్ఆర్ పురం, అంకనపల్లె గ్రామాల్లో జగనన్న లేఅవుట్‌లో ఇళ్ల నిర్మాణ పనులను గురువారం పరిశీలించారు. జగనన్న గృహ నిర్మాణ పనులు పూర్తి చేసి, ఉగాది నాటికి గృహప్రవేశాలు చేయాలని చెప్పారు. లేఅవుట్లలో ప్రభుత్వం తాగునీరు, రోడ్లు, విద్యుత్ తదితర సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. ఉచితంగా ఇసుక, రాయితీ సిమెంట్, సకాలంలో బిల్లు చెల్లిస్తున్నామన్నారు. త్వరగా గృహ నిర్మాణలను పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వరదమ్మ, ఇంజినీరింగ్ అసిస్టెంట్ కుమర్‌స్వామి, ఉపాధి హామి టీఏ బాషా, నాయకులు మణి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి




బోల్తాపడిన కారు, (ఇన్‌సెట్) భూపతిరెడ్డి(ఫైల్)

వెదురుకుప్పం: మండలంలోని రాజబావికనుమ సమీపంలో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన వెలుగు చూసింది. స్థానికుల కథనం మేరకు.. పచ్చికాపల్లం గ్రామానికి చెందిన బి.భూపతిరెడ్డి(50) అదే గ్రామంలో మీసేవా కేంద్రం నిర్వహిస్తున్నాడు. బుధవారం ఆయన తన సోదరి కుమారుడు లోకేష్‌తో కలిసి తిరుపతిలో పని ముగించుకుని బుధవారం రాత్రి ఇంటికి కారులో తిరుగు ప్రయాణమయ్యారు. ఈక్రమంలో రాజబావికనుమ సమీపంలోని ఫ్యాక్టరీ వద్ద ఉన్న ప్రమాదకర మలుపు వద్ద ఎదురెదురుగా వస్తున్న రెండుకార్లు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో భూపతిరెడ్డి కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న కాలువలో బోల్తా పడడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. కారులో ఇరుక్కున్న లోకేష్ కేకలు వేయడంతో రోడ్డుపై వెళ్తున్న వారు గమనించి అతన్ని బయటకు తీసి వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. లోకేష్‌కు స్వల్ప గాయాలయ్యాయి. మరో కారులో ఉన్నవారు ప్రాణాలతో బయటపడ్డారు. అయితే కారు పాక్షికంగా దెబ్బతింది. గురువారం ఉదయం ఘటనా స్థలికి వెళ్లి పరిశీలించి కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ముమ్మరంగా ఎన్నికల ప్రచారం


ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

పాలసముద్రం: వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ తులసి యాదవ్, జెడ్పీటీసీ సభ్యుడు అన్బలగన్ గురువారం మండంలోని పార్టీ కార్యకర్తలతో కలసి ఎమ్మెల్సీ అభ్యర్థి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం చేశారు. ఆముదాల, బాలకృష్ణాపురంలోని ఎపట్టభద్రుల ఇళ్లకు వెళ్లి, పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి, ఓటు వేయాలన్నారు. అనంతరం కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్బీకే చైర్మన్ పోలయ్య, సర్పంచ్ శోభ, అనురేఖ, నాయకులు త్యాగరాజు, అరుల్, కుట్టి, ప్రకాష్, నారాయణ స్వామి, గోపాల్ తదితర నాయకులు పాల్గొన్నారు.

జాబ్‌మేళాలో 86 మందికి ఉద్యోగాలు


ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులు

నగరి: స్థానిక ప్రభుత్వ డిగ్రీకళాశాలలో జవహర్ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో ఆర్‌కే ఎంటర్ ప్రైజెస్ సహకారంతో నిర్వహించిన ఉద్యోగమేళాలో 86 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వేణుగోపాల్ తెలిపారు. మంగళవారం జరిగిన ఈ జాబ్‌మేళాలో రేణిగుంట సమీపంలోని డిక్సన్ టెలివిజన్ తయారీ కంపెనీలో ఎలక్ట్రానిక్ టీవీ మ్యానుఫ్యాక్చరింగ్ ఆపరేటర్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. కళాశాల నుంచే కాకుండా ఇతర విద్యార్థులు కూడా హాజరయ్యారు. వీరిలో 86 మందిని కంపెనీ ప్రతినిధులు వారి అర్హతల ఆధారంగా ఎంపిక చేశారు. కార్యక్రమంలో జేకేసీ మెంటార్ లాల్‌బాషా, ఆర్‌కే ఎంటర్‌ప్రైజెస్ హ్యూమన్ రిసోర్స్ విభాగం అధికారి దొరబాబు, కళాశాల వైస్‌ప్రిన్సిపల్ డాక్టర్ భాస్కర్ రాజు, అకడమిక్ కోఆర్డినేటర్ వేణుగోపాల్, ఐక్యూ కోఆర్డినేటర్ మురళీమోహన్ రెడ్డి, అధ్యాపకులు విజయబాబు, రామాంజులు పాల్గొన్నారు.